# 139 (I)

Total No. of Questions– 10

Total No. of Printed Pages– 3 **Regd. No.** | | | | | | | | | | |

**Part III**

**TELUGU**

**Paper I**

**(Modern Language)**

***Time : 3 Hours*** ***Max. Marks : 100***

సూచన: ప్రశ్న పత్రం ప్రకారం వరుసక్రమంలోనే సమాధానాలు వ్రాయండి.

**I.** (అ) ఈ క్రింది పద్యములలో ఒకదానికి సమగ్రవ్యాఖ్య వ్రాయండి. 1×8=8

(1) వనిత కుచద్వయంబు పయి వ్రాసిన కుంకుమ పత్ర భంగముల్
జనిత నితాంత ఘర్మ కణజాలము చేతఁ గరంగి మెల్ల మె
ల్లన వెలిపట్టు పయ్యెద కెలంకుల జాఱుట యొప్పె మానసం
బున నెలకొన్న క్రోధరసము న్వడపెట్టుచు నున్న కైవడిన్.

(2) ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారుఁ బూసెజ్జపై
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం,
బొకచో బొంత ధరించు, నొక్కొక తఱిన్ యోగ్యాంబరశ్రేణి, లె
క్కకు రానీయఁడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్.

(ఆ) ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి. 1×4=4

(1) వారల పేర్మి ........................ బొందెడున్

(2) రణకండూభర ........................ రాత్రముల్

**II.** ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 3×4=12

(1) పతి విరహంబు దుస్సహము.

(2) విప్రులకు న్విద్యయును దగిన భూషణము లగున్.

(3) ఈ శరీరంబు పరోపకారార్థము కదా!

(4) పెరటిచెట్టుగ నాటింతుఁ బెంపు గనుము.

(5) తెగఁగోసితి మొదలంట బంధుగల తగులెల్లన్.

(6) ప్రార బ్దార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్.

**III.** ఈ క్రింది వానిలో ఒకదానికి 25 పంక్తులలో సమాధానము వ్రాయుము. 1×8=8

(1) కమలాకరుడు విద్యావంతుడైన విధమెట్టిది?

(2) శ్రీకృష్ణుడు తన దక్షిణ నాయకత్వమును ఏ విధంగా చాటుకొన్నాడు?

(3) కిరాతుడు పరివర్తన మొందిన విధానాన్ని తెల్పుము.

**IV.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంగ్రహ సమాధానములు వ్రాయుము. 2×4=8

(1) ఎఱ్ఱన రసపోషణ గురించి వ్రాయండి.

(2) దమయంతి చెలికత్తెలను ఎందుకు కోపగించింది?

(3) సత్యభామ కోపంతో వదలిన వేడి నిట్టూర్పులు ఎలా ఉన్నాయి?

(4) సజ్జన మైత్రి ఎటువంటిది?

**V.** ఈ క్రింది వానిలో ఒకదానికి 25 పంక్తులలో సమాధానము వ్రాయుము. 1×8=8

(1) తెలుగు సాహిత్యంలో శైవమత ప్రభావాన్ని వివరించండి.

(2) తఱికుండ వేంకమాంబ గ్రంథముల గొప్పదనాన్ని ఉదాహరణ సహితంగా వివరించండి.

(3) వ్యావహారికోద్యమం కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషిని తెల్పండి.

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 వాక్యాలలో సంగ్రహ సమాధానములు వ్రాయండి. 2×4=8

(1) డేగ-పావురముల కథను వ్రాయుము.

(2) పింగళి సూరన రచనలను తెల్పండి.

(3) త్యాగయ్య కృతుల్లోని భాషా విశేషాలను వ్రాయండి.

(4) కైఫీయత్ వలన ప్రయోజన మేమి?

**VII.** ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానం వ్రాయండి. 2×6=12

(1) కావ్య నిర్వచనములను పేర్కొనుము.

(2) కావ్య హేతువులను వివరింపుము.

(3) కావ్య ప్రయోజనము లెవ్వి?

(4) కావ్య భేదములను పేర్కొనుము.

**VIII.** ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానము వ్రాయండి. 2×6=12

(1) విమర్శను వివరింపుము.

(2) విమర్శ లక్షణాలను పేర్కొనుము.

(3) విమర్శ ప్రయోజనము లెట్టివి?

(4) విమర్శ భేదములను తెల్పుము.

IX. (అ) ఈ క్రింది వానిలో ఒకదానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 1×5=5

(1) ముక్త పదగ్రస్తము.

(2) అర్థాంతర న్యాసము.

(3) అప్రస్తుత ప్రశంసాలంకారము.

(ఆ) ఈ క్రింది వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి లక్షణంతో సమన్వయించండి. 1×5=5

ఓరాజా! నీవే కీర్తిగలవాడవు, చంద్రుడే కాంతిగలవాడు.

X. (అ) ఈ క్రింది వానిలో ఒకదానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 1×5=5

(1) ఉత్పలమాల.

(2) కందం.

(3) తేటగీతి.

(ఆ) ఈ క్రింది పద్య పాదమునకు గణ విభజన చేసి, యతి ప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పుము. 1×5=5

ఆంగీకంబున మేయcడా పసుల భాగ్యం బిచ్చుటం గల్గుటన్.